కథ

# రక్త సంబంధం

**గౌరి రోజూ మాదిరిగానే గాజుల దుకాణం ముందు ఊడ్చి, కళ్లాపి చల్లి ముగ్గులేసింది. దుకాణంలో ఉన్న అట్టపెట్టెల మీది దుమ్ము దులిపి మూతలు తీసి రంగు రంగుల గాజులు అందరికీ కనిపించేలా పెట్టింది. కనకదుర్గమ్మ పటం ముందు దీపం, అగరువత్తులు వెలిగించి దండం పెట్టింది.**

**చేతులు తమ పని తాము చేసుకుంటూపోతున్నా ఆమె కళ్లు మాత్రం అల్లంత దూరానికి చూస్తూనే ఉన్నాయి. 'మామ ఇంకా రాలేదు. ఎందుకనో! ఈపాలికి తిరిగొచ్చేమాట. ఎప్పుడూ ఇన్నాళ్లుండలేదు. పండగొస్తోంది. గాజుల గిరాకీ బాగా ఉంటది. పెద్దపట్నం ఎళ్లి కొత్తగాజులు అట్టుకొస్తానని సెప్పి ఎల్లిండు. ఇంకా రానేలేదు. ఏటైనాదో ఏమో! ఏదో గుబులు గుబులుగా ఉన్నది.**

''గౌరీ!'' అన్న పిలుపుతో ఆలోచనల నుండి ఊడి పడింది. బేరం వచ్చింది. ఈ గాజులెంత?, ఆ గాజులెంత? అంటూ పది రకాలు చూసి బేరమాడి ఒక డజను ఎర్రపూల గాజులు కొనుక్కున్నారు. ఎవరెంతసేపు బేర మాడినా విసుక్కోదు గౌరి. ఓపికగా అన్నిటినీ చూపిస్తుంది.

సాధారణంగా గాజులు కొనుక్కోవటానికి వచ్చిన ఆడవాళ్లు సైజు చూసుకోవటానికని తమ చేతి నుండి గాజు తీసి ఇవ్వబోతారు. కానీ గౌరి వాళ్లను అలా తియ్యనివ్వదు.

''ఎప్పుడు బడితే అప్పుడు చేతి నుండి గాజులు తియ్యకండమ్మా! ఇదుగో! ఈ గాజు తొడుక్కుని చూసి చెప్పండి, సరిపోతుందో లేదో'' అంటూ కొత్త గాజొకటి తీసిస్తుంది. తనకు నష్టం కలుగుతుందని అనుకోకుండా ఒక గాజు పగిలినా అవతలివాళ్లకు శుభం జరగాలని కోరుకుంటుంది.

కళ్లకు కాటుక, నుదుట పెద్దబొట్టుతో చేతినిండా గలగలలాడే రంగురంగుల గాజులతో సాదా నూలుచీర కట్టుకున్న గౌరి వాళ్ల కళ్లకు సాక్షాత్తు గౌరీదేవి లాగానే అనిపిస్తుందేమో ఆమె చెప్పినట్లే వినేవారు.

పెళ్లిళ్లయినా, ఏ శుభకార్యాలైనా పెద్ద ముత్తయిదువలు కూడా ఆమె చేతిమీదుగా గాజులు తొడిగించుకోవాలని ఆరాటపడతారు. ఎర్రని, పచ్చని రంగు గాజులు పెళ్లికూతురు కోసం ప్రత్యేకంగా ఏరి ఇస్తుంది గౌరి.

బొటనవేలు, నడిమివేలు మధ్యలో ఒక్కొక్క గాజును పట్టి నొక్కి చూసి మరీ ఇస్తుంది. అలా చూస్తే చిట్లిన గాజులేవయినా ఉంటే తెలిసిపోతుంది. అటువంటి గాజులను పక్కన పడేస్తుంది. వాటిని ఎవ్వరికీ ఇవ్వదు. ''చిట్లిపోయిన గాజులు చేతికేసుకుంటే ఓటి మోత ఒస్తాది అమ్మగోరు. అది శుభం కాదు'' అంటూ చెబుతుంది.

★ ★ ★

గౌరి భర్త సింహాద్రి పల్లెలో ఉండగా గాజుల మలారం భుజానికి తగిలించుకుని ''గాజులమ్మ గాజులు! రంగురంగుల గాజులు!'' అంటూ వీధిలోకి రాగానే ఆడవాళ్లు అతన్ని పిలిచి మరీ గాజులు వేయించుకునేవారు. నెలల పిల్లలకు మొదలుకొని పెద్దవాళ్ల వరకు అన్ని సైజులలోను, అన్ని రంగులలోను, సాదాగాజులు, పూలగాజులు సింహాద్రి దగ్గర ఉండేవి. పండగలు, పెళ్లిళ్లప్పుడు ఆడవాళ్లు సింహాద్రి రాక కోసం ఎదురుచూసేవారు. కొత్తగాజులు తొడిగించుకుని మురిసిపోయేవారు.

చూస్తుండగానే కాలం మారిపోయింది. పల్లె జనాలంతా బస్తీలకు ఎగబడ్డారు. బస్తీ నుండి వస్తూ రకరకాల ప్లాస్టిక్ గాజులు, చిత్ర విచిత్రమైన మెరుపు గాజులు కొనుక్కుని తెచ్చుకుంటున్నారు. సింహాద్రి కోసం ఎదురుచూసే వాళ్లుగానీ, పిలిచి గాజులు కొనుక్కునేవాళ్లుగానీ ఎవరూ ఉండటం లేదు.

పల్లెలో చేసే పని లేక దగ్గరలో ఉన్న టౌను దారి పట్టక తప్పలేదు సింహాద్రికి. ఓ జాగా చూసుకుని చిన్న గుడిసె వేసుకున్నారు. రోజూ గాజుల మలారం భుజాన వేసుకుని సింహాద్రి టౌనంతా తిరిగేవాడు. ఉసూరుమంటూ తిరిగి వచ్చేవాడు.

''నీ పిచ్చిగానీ మావా! ఆడ పల్లెలో బేరాల్లేవని ఈడకొస్తింగదా! ఇక ఈడ నీ గాజులెవరు కొంటారు?''

''నిజమేనే! గాజుల మూటలు మోసి మోసి భుజాలు గుంజుతున్నయి. బేరాలుంటే మోతబరువు తెలిసేది కాదు. ఏ ఒక్క అమ్మా పిలిచి గాజులు కొనట్లేదు. పైగా నన్ను ఓ పిచ్చోడ్ని చూసినట్లు చూత్తున్నారే!''

''ఈ పట్నపోళ్ల తీరే అంత మామా! అద్దాల షాపుల్లో జిగేల్‌మనే దీపాల ఎలుగులో మెరిసిపోయే గాజుల్ని ఎంత డబ్బయినా పోసి కొనటానికి ఎనకాడరు. అందుకే మనం కూడా గాజుల షాపు పెడదాం మామా!''

''ఏటీ! నీకేమన్నా మతిగానీ పోయిందా! మనమేంటి అద్దాల గాజుల షాపు ఎట్టడమేంటి?''

''అద్దాల షాపు కాదు మామా! మన గుడిసె దగ్గరే చిన్న దుకాణం మనం పెట్టుకుందాం. కొద్ది బేరం వచ్చినా మనకు గడిచిపోతుంది'' అంటూ ఎలాగో మామను ఒప్పించి చిన్న గాజుల దుకాణం పెట్టించింది గౌరి.

కొన్నాళ్లకు అక్కడికి దగ్గరలోనే ఒక చిన్న అమ్మోరి గుడి నిర్మాణం జరిగింది. నెమ్మదిగా భక్తుల రద్దీ ఎక్కువయింది. గాజుల దుకాణానికి గిరాకీ పెరిగింది. వ్యాపారం క్రమంగా పుంజుకోవటంతో అప్పుడప్పుడు పెద్ద పట్నానికి పోయి కొత్త రకాల గాజులు కొనుక్కొస్తూ ఉంటాడు సింహాద్రి.

★ ★ ★

గౌరి, సింహాద్రి దంపతులకు ఒక్కడే కొడుకు యాదగిరి. చాలా కాలానికి పుట్టిన కొడుకంటే ఇద్దరికీ పంచ ప్రాణాలు. టౌనులో


**అబ్బరాజు జయలక్ష్మి**

చదువుతున్న యాదగిరి పెద్దపట్నం హైదరాబాద్ వెళ్లి చదువుకుంటానని పట్టుపట్టాడు. కొడుకు మాట కాదనలేక హైదరాబాద్‌లో హాస్టల్‌లో ఉంచి అప్పుడప్పుడూ వెళ్లి డబ్బులిచ్చి చూసి వస్తుండేవాళ్లు.

శ్రద్ధగా చదువుతూ, మంచి మార్కులతో పాసవుతూ ఉండేవాడు యాదగిరి. సెలవులిచ్చినపుడల్లా ఇంటికి వస్తుండేవాడు. తరువాత, ఒక్కొక్క మెట్టు చదువులో పైకి వస్తున్న యాదగిరిలో తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్యం కూడా పెరగసాగింది. చదువు పూర్తయ్యాక అక్కడే మంచి ఉద్యోగంలో చేరాడు.

అతని చుట్టూ ఉన్న అధునాతన ప్రపంచంతో పోలిస్తే చదువు సంధ్యలు లేని పల్లెటూరి వాళ్లయిన తల్లి, తండ్రి పట్ల అయిష్టత, విముఖత ఏర్పడసాగాయి. ఎప్పుడైనా వాళ్లు తనను చూడటానికి వస్తే వాళ్లను ఎవరూ చూడకూడదని, వాళ్లు తన తల్లిదండ్రులని ఎవరికీ తెలియకూడదని అనుకునేవాడు.

ఇవేమీ తెలియని అమాయకులైన గౌరి, సింహాద్రి కళ్లారా కొడుకును చూసుకుని, కష్టపడి కూడబెట్టి తెచ్చిన పైకం అతని చేతిలో పెట్టి విడువలేక కన్నీళ్లతో వెనుదిరిగేవారు. కొడుకు సంపాదనాపరుడైనా అతని డబ్బుకు ఆశించేవారు కాదు. అతను వద్దన్నా వినకుండా తాము తెచ్చిన డబ్బును ప్రేమగా అందించి వెళ్లేవారు.



కొన్నాళ్లకు యాదగిరి సిటీలో తన హోదాకు తగ్గ ఇల్లు తీసుకుని తన మకాం మార్చాడు. తల్లి, తండ్రి అవసరం కానీ, వాళ్ల మీద అభిమానం కానీ లేని అతను తన అడ్రసు కూడా వాళ్లకు తెలియనివ్వలేదు. అతని దృష్టిలో వాళ్లు అనాగరికులు. అతని పక్కన ఉండటానికి కానీ మాట్లాడటానికి కానీ అర్హత లేనివాళ్లు.

ఎప్పటిలాగానే కొడుకును చూడాలని పట్నం వచ్చిన గౌరి, సింహాద్రి కొడుకు జాడ తెలియక కంగారుపడ్డారు. ఎవరినడిగినా మాకు తెలియదన్నారు. కొడుకు పనిచేసే ఆఫీసు పేరు, అడ్రసు కూడా తెలియని వాళ్లు పట్నంలో ఎక్కడని వెతకాలో తెలియక నిరాశతో తిరిగి వచ్చారు. ఒక్కసారి కూడా ఈమధ్య కాలంలో తమ కోసం రాని కొడుకు ఇప్పుడు తమను కలుసుకోవటం కూడా ఇష్టం లేకనే మాయమయ్యాడని సింహాద్రి అర్థం చేసుకున్నాడు.

''పిచ్చిదానా! వాడికి మనమీద మనసుంటే వాడే వస్తాడు. నువ్వు బెంగపడమాకు'' అని గౌరికి నచ్చచెప్పాడు. కానీ ఆమె మనసు కొడుకు కోసం ఆరాటపడుతూనే ఉంది. ఏనాటికైనా వస్తాడని ఎదురుచూస్తూనే ఉంది. సింహాద్రి కూడా కొడుకు ఫోటో జేబులో పెట్టుకుని పెద్దపట్నం గాజుల కోసం వెళ్లినప్పుడల్లా అతని కోసం గాలిస్తూనే ఉన్నాడు.

★ ★ ★

అప్పుడే రౌండ్స్ పూర్తి చేసుకుని వచ్చి స్టెతస్కోప్ టేబుల్ మీద పెట్టి కుర్చీలో కూర్చుంది శ్యామల. ఒకసారి చేతికున్న వాచీలో టైమ్ చూసుకుంది. ఒంటి గంట అయింది. లంచ్ టైమ్‌కు గిరి హోటల్‌కు రమ్మన్నాడు. హాస్పిటల్‌కు దగ్గరలోనే ఉన్న ఒక ప్రముఖ కంపెనీలో అతను యం.డి. అందంగా, హుందాగా ఎప్పుడూ టక్ చేసుకుని, టై కట్టుకుని నీట్‌గా ఉంటాడు.

శ్యామల ఒకసారి లంచ్‌కు హోటల్‌కు వెళ్లినపుడు అక్కడ అనుకోకుండా ఇద్దరూ ఒకే టేబుల్ దగ్గర కూర్చున్నప్పుడు మాటలు కలిశాయి. తరువాత స్నేహం పెరిగి, మనసులు కలిసి పెళ్లికి దారితీసింది. గిరి తన తరఫున ఎవరూ లేరని చెప్పినప్పటికీ అతని అందం, అధికారం చూసి శ్యామల తల్లిదండ్రులు ఇద్దరికీ పెళ్లి జరిపించారు. వాళ్ల తొలి పరిచయం జరిగిన ఆ హోటల్‌కు దగ్గరలోనే శ్యామల పని చేసే హాస్పిటల్, గిరి ఆఫీసు ఉండటం వలన వీలున్నప్పుడల్లా లంచ్‌టైమ్‌లో అక్కడే కలుసుకుని లంచ్ చేశాక తిరిగి ఎవరి విధి నిర్వహణకు వాళ్లు వెళ్లటం ఒక అలవాటుగా మారింది.


శ్యామల లేచి హోటల్‌కు బయలుదేరబోతుండగా సిస్టర్ కంగారుగా ''డాక్టర్!'' అంటూ లోపలికి వచ్చింది.

''ఏంటి సిస్టర్! ఎనీ థింగ్ సీరియస్?''

''యస్ డాక్టర్! యాక్సిడెంట్ కేస్. బ్లడ్ బాగా పోయినట్లుంది.''

''అలాగా! పద చూద్దాం'' అంటూ టేబుల్ మీది స్టెతస్కోపు తీసుకుని సిస్టర్ వెనుక నడిచింది శ్యామల.

అతని కండిషన్ చూసి బ్లడ్‌గ్రూప్ టెస్ట్







చేయించింది. ఆ గ్రూపు బ్లడ్ అందుబాటులో లేదు.


★ ★ ★

ఈ శ్యామల ఎప్పుడూ ఇంతే! వస్తా నన్న టైమ్‌కు రాదు. అదేమంటే ''ముందు వృత్తిధర్మం. ఆ తరువాతే ఏదైనా'' అంటుంది.

అనుకుంటూ హోటల్‌లో ఎదురుచూస్తున్న గిరి దగ్గరకు డాక్టరమ్మగారు రమ్మంటున్నా

## ప్చ్! హాంసిక!!

**'దేశముదురు' ద్వారా తెలుగు తెరకి పరిచయమైన హాంసిక ఆ తర్వాత అనేక ఆఫర్లని తిరస్కరించింది. కారణం బాలీవుడ్‌లోనే సెటిలవాలేది ఆమె కోరిక. అయితే ఆమె తొలి చిత్రం 'ఆప్‌కా సురూర్' చెప్పుకోద గిన మేలు చేయకపోవడం, హిందీలో అవకాశాలు మృగ్యం కావడంతో తిరిగి తెలుగే బెటరనుకుంటున్న ట్టుంది, వచ్చిన కొత్త అవకాశాన్ని ఇప్పుడు ఓకే అంది. జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నిర్మాణం కానున్న కొత్త సిని మాలో నాయికగా నటిస్తోంది హాంసిక. దేశముదురు సినిమాకిగాను ఆమె పాతిక లక్షలు ముట్టాయట. మరి ఈ కొత్త సినిమాకి ఎంత డిమాండ్ చేస్తుందో!**



రంటూ వచ్చాడు వార్డ్‌బాయ్. ఏమైందో నని వెంటనే బయలుదేరాడు గిరి.

''ఇప్పుడు నేను బ్లడ్ ఇవ్వటమే మిటి శ్యామలా! నీకు ఎప్పుడు ఎంత తోస్తే అంతేనా!''

''గిరీ! ప్లీజ్! ఒక పెద్దాయనకు అర్జెం టుగా రక్తం ఎక్కించాలి. ఆ గ్రూప్ ఎక్కడా దొరకటం లేదు. నీ గ్రూప్ అదే నని గుర్తొచ్చిన వెంటనే నీకు కబురుచే శాను. ఒక ప్రాణం నిలబెట్టటంలో నాకు నీ సహాయం కావాలి. నువ్వు కాదనవనే నా నమ్మకం'' అంటున్న శ్యామల మాటలకు మౌనంగా లోపలికి నడిచాడు గిరి.

★ ★ ★

మర్నాడు ఉదయం గిరి ఆఫీసుకు, శ్యామల హాస్పిటల్‌కు బయలుదేరారు.

''గిరీ! ఒకసారి నాతో పాటు హాస్పిటల్‌కు రాగలవా?''

''ఎందుకు శ్యామలా? మళ్లీ ఎవరికైనా బ్లడ్ ఇవ్వాలా ఏమిటి?'' అంటూ నవ్వాడు.

''అదేం కాదులే! నిన్న నువ్వు ప్రాణాలు కాపాడిన వ్యక్తిని ఒకసారి చూసి వెళుదువు గానీ.''

''అది అంత అవసరమంటావా?''

''అలా మాట్లాడతావేం గిరీ! సమయా నికి వచ్చి నువ్వు రక్తం ఇవ్వటం వలన ఒక నిండు ప్రాణం గండం గడిచి బయటపడింది. ఒక్కసారి వచ్చి చూస్తే బాగుంటుందని నా ఉద్దేశం.''

''సరే పద'' అంటూ శ్యామలను అనుస రించాడు గిరి.

పదవ నెంబరు బెడ్ మీద కళ్లు మూసు కుని పడుకుని ఉన్న ఆయనను చేత్తో తట్టి లేపి ''ఒకసారి చూడండి. మీకోసం ఎవరు వచ్చారో!'' అన్నది శ్యామల.

'ఎవరా తన కోసం వచ్చింది' అన్నట్లు చూసిన ఆ పెద్దాయన గిరిని చూస్తూనే ఆశ్చ ర్యంతో, ఆనందంతో ''నువ్వు... నువ్వు'' అంటూ మాటల కోసం తడుముకుం టుంటే-

''అవునండీ! మీ అబ్బాయి యాదగిరి'' అంటూ గిరివైపు తిరిగి-

''గిరీ! ఈయన ఎవరో నీకు నేను చెప్పన క్కరలేదనుకుంటాను'' అని శ్యామల అంటుంటే-

అనుకోకుండా అక్కడ తండ్రిని ఆ పరిస్థి తులలో చూసి అవాక్కయ్యాడు గిరి.

''నాకెలా తెలుసనుకుంటున్నావు కదా! ప్రమాదం జరిగి స్పృహలేని పరిస్థితులలో ఆయనను ఇక్కడికి తీసుకువచ్చినపుడు వివ రాలు తెలుసుకోవటానికి మా హాస్పిటల్ వాళ్లు చేసిన ప్రయత్నంలో ఆయన జేబులో దొరికిన

ఒక కవరును నాకు ఇచ్చారు. అందులో నీ ఫోటో చూసి నేను ఆశ్చర్యపోయాను. తరువాత ఆయన మాటల ద్వారా అది తన కొడుకు యాదగిరి ఫోటో అని, అతను చాలా రోజులుగా కనిపించటం లేదని, అందుకే పట్నం వచ్చినపుడల్లా ఆ ఫోటో చూపించి అందరినీ అడుగుతూ ఉంటానని ఇప్పుడలా వెతుకుతుండగానే లారీ తగిలి పడిపోయానని చెప్పటంతో మీ ఇద్దరినీ ఎలాగైనా కలపాలని నిశ్చయించుకున్నాను. అనుకోకుండా నీ తండ్రికే నువ్వు రక్తం ఇచ్చే అపూర్వ అవకాశాన్ని భగవంతుడే కలిగించాడు. నీకు ఇదంతా ముందుగానే చెప్పి నిన్ను ఒప్పించే సమయం లేకపోయింది. అందుకు నీకు సారీ చెబుతున్నాను.

కానీ చూశావా గిరీ! రక్త సంబంధాలు తెంచుకుందామంటే తెగిపోయేవి కావు. మీ వాళ్లను గురించి నేను అడిగినపుడల్లా నువ్వు ఎవరూ లేరంటూ మాట దాటేసినా నీ కళ్లల్లో కనిపించే ఒక అపరాధ భావం, అలజడి నాకు నీపై సందేహాన్ని కలిగిస్తూనే ఉండేవి. కని, పెంచిన తల్లి దండ్రుల ఋణం తీర్చుకోవటం అనేది ఎవరికీ సాధ్యం కాదు. కానీ కన్నవాళ్లు ఎటువంటి వాళ్లయినా వాళ్లను దైవంతో సమానంగా ఆదరించాలి. అటువంటిది నువ్వు వాళ్లను నీ వాళ్లుగా చెప్పుకోవటం కూడా అవమానంగా భావించావు.

''సారీ శ్యామలా!'' అన్నాడు గిరి.

''సారీ చెప్పవలసింది నాకు కాదు గిరీ! అటు చూడు. కారు పంపించి మీ అమ్మాగారిని కూడా పిలిపించాను. ఇకనుండి వాళ్లు మనతో పాటే ఉండటం నీకభ్యంతరం లేదుకదా! కన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవాళ్లంటే నాకు సదభిప్రాయం లేదు. ఎప్పటికైనా అటువంటి వ్యక్తి కట్టుకున్న భార్యకు కూడా అన్యాయం చేయకపోడు'' అంటూ మరో బెడ్ దగ్గరకు అడుగులు వేయబోయింది శ్యామల.

''ఆగు శ్యామలా!'' అన్నాడు గిరి.

''అమ్మా! నాన్నా! నన్ను క్షమించండి. నేను ఇన్నాళ్లూ చదువుకున్న మూర్ఖుడినయ్యాను. పైకి కనిపించే వేష భాషలకు ప్రాధాన్యతనిచ్చి మీకు దూరంగా ఉండి మిమ్మల్ని ఎంతో కష్టపెట్టాను. మీకు తెలియకుండానే నేను శ్యామలను పెళ్లి కూడా చేసుకున్నాను. నన్ను క్షమించండి!''

గౌరి, సింహాద్రి ఇక చూడలేమేమో అనుకున్న కొడుకుతో పాటు బంగారం లాంటి గుణం గల కోడలుపిల్లను కూడా చూసి ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.

''అంత పెద్ద పెద్ద మాటలు మాకేటి తెలుత్తాయి బాబూ! అచ్చిందేవి లాంటి లచ్చనమైన కోడలు పున్నెమాని నిన్ను చూడగలిగాము. యాద్గిరీ! నిండా నూరేళ్లు మీరద్దరూ సల్లంగుండాల నాయనా!'' అంటూ ఇద్దరూ మనసారా దీవించారు.

★ ★ ★

శ్యామలకు సీమంతం జరుగుతున్నది. డాక్టర్ అయినప్పటికీ, అత్త గౌరమ్మ చేస్తున్న ఈ వేడుక ఆమెకు ఎంతో సంతోషాన్ని కలుగజేస్తున్నది. రంగురంగుల అందమైన మట్టి గాజులను కోడలి చేతులకు ప్రేమగా తొడిగింది గౌరి. కోడలి తలపై అక్షింతలు వేసి మనసారా ఆశీర్వదించాడు సింహాద్రి.

గిరి శ్యామల వంక చూసి నవ్వుతూ-

''ఇగో! సూడు శ్యామలా! బుడ్డోడు పుడితే మా నాయన పేరు. బుడ్డది పుడితే మాయమ్మ పేరు పెట్టాల'' అన్నాడు. అతని మాటలు విని అందరూ గలగలా నవ్వారు.

రంగు వెలిసినా మట్టిగాజులు మట్టిగాజులే! ఒక్కొక్కటిగా ఏ శబ్దమూ చేయలేవు. ఒకదానికి మరొకటిగా ఎన్ని జత కూడితే అంతగా గలగలమంటూ సందడి చేస్తాయి. మమతలు, మమకారాలు పెనవేసుకున్న మనుషులు చేసే ఆనందోత్సాహాలు కూడా మట్టిగాజుల సందడి వంటివే. చిట్లిన గాజులు ఓటి మోత మోగుతాయి. అనుబంధాలు బలహీనమైతే నవ్వులు కూడా జీవరహితంగా, పేలవంగా ఉంటాయి. రక్తసంబంధాలను, అనుబంధాలను బలపరచుకోవటం అన్నది మన చేతిలోనే ఉన్నది.

☆

## సిమ్రాన్ డిమాండ్

**పెళ్లయి పిల్లాడ్ని కన్నాక తిరిగి సినిమాల్లోకి వస్తున్న సిమ్రాన్ గతంలో తను సినిమాలకు ఎంత డిమాండ్ చేసి తీసుకుందో అంతే రెమ్యునరేషన్ని ఇప్పుడు కూడా అడుగుతోందట. అంటే దాదాపు సినిమాకి 35 లక్షల వరకూ డిమాండ్ చేసిన ఆ రోజులు వేరు, ఆమె ప్రస్తుత కెరీర్ రోజులు వేరు కదా అని నిర్మాతలు ముక్కున వేలేసుకుంటే ఇస్తే ఇవ్వండి లేదంటే లేదు అనే ధోరణిలోనే ఆమె వుందిట. తెలుగు కంటే మలయాళంలో తనకి చాలా ఆఫర్లు వస్తున్నాయని కూడా అంటోంది. రీఎంట్రీలో ఆమె తొలి తెలుగు చిత్రం 'ఒక్క మగాడు', మలయాళంలో ఆమె తొలిచిత్రం సక్సెస్ మీద ఆమె డిమాండ్ ఆధారపడి వుందిప్పుడు.**

